


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 16 ఫిబ్రవరి 2025 5 పేజీలు




# కోళ్ళకు బర్డ్ ఫ్లూ... వైరస్




- భయం గుప్పిట్లో ప్రజలు
- చికెన్ తినదంటున్న ప్రభుత్వం
- పడిపోయిన చికెన్ ధరలు
- అప్రమత్తమైన అధికారులు

**సూర్య కామారెడ్డి**

కోళ్ళకు బర్డ్ ఫ్లూ వైరస్ సోకిందని ప్రభుత్వం తెలపడంతో ప్రజలు ఒకింత భయానికి లోనవుతున్నారు.. బర్డ్ ఫ్లూ వైరస్ సోకిందని తెలవగానే చికెన్ కొనుగోళ్ళు అమాంతం పడిపోయినాయి.కోళ్లకు వైరస్ సోకినట్టుగా అధికారులను నిర్ధారించడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు . కోళ్ళ వ్యాధుల పట్ల పౌల్ట్రీ యజమానులు జాగ్రత్తగా ఉండాలని, పశుసంవర్ధక అధికారులు పరిశీలన జరిపి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేసారు. దీంతో అధికారులు చికెన్ తినోద్దంటూ ఉత్తర్వులు జారీ చేశారంటూ ప్రచారం జరుగుతుండడంతో భయంతో ఒక్కసారిగా చికెన్ తినలంటేనే ప్రజలు జంకుతున్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో 24 గంటలు చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని, ఏపీ నుంచి కోళ్లు, గుడ్లు రాకుండా నిరోధించాలని సూచించింది. చికెన్ వినియోగం తగ్గడంతో ధరలు అమాంతం పడిపోయాయి.

2లో

### షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా

# మెగా రక్తదాన శిబిరం

- 428 యూనిట్ల రక్త సేకరణ
- రక్తదాతలకు హెల్మెట్ల అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్

**సూర్య కామారెడ్డి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ మ్మద్ అలీ షబ్బీర్ జన్మ దినం సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఏర్పాటు చేసినారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని క్లాసిక్ గోల్డెన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదా రులు మొహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ తల సేమియా చిన్నారుల కోసం 428 మంది



రక్తదాతలు ముందుకు వచ్చే రక్త దానం చేయడం కామారెడ్డి జిల్లా చరిత్రలో మొదటి సారిగా నిలిచిందని అన్నారు. తలసేమి యా వ్యాధితో బాధపడే చిన్నారులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల మంది ఉన్నారని, ఒక రక్తదాత ఇచ్చే రక్తంతో ఒక చిన్నారి ప్రాణాలను 20 రోజులపాటు కాపాడవచ్చునని రక్తదా తలు అందరికీ హెల్మెట్లను, ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది. 2023వ సంవత్సరంలో (మిగతా 2లో)




# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జయంతి ఉత్సవాలలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొన్నారు. వినాయకనగర్ లో గల సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి కలెక్టర్ స్థానిక ప్రజాప్రతి నిధులు, గిరిజన సంఘాల బాధ్యులు, జిల్లా అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భోగ్ బండార్ లో పాల్గొని నైవేద్యం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా గిరిజన



సంక్షేమ అధికారి నాగురావు, వివిధ శాఖల అధికారులు, గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### సర్వేలో పాల్గొనని కుటుంబాలు

# సర్వేలో పాల్గొని తమ వివరాలు వెల్లడించాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఇటీవల పాల్గొనని కుటుంబాల వివరాలు ఈ నెల 16 నుండి 28 వరకు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నిర్వహించిన సర్వే లో నమోదు చేసుకొనని కుటుంబాల వివరాలు ఎంట్రీ చేసుకునే విధంగా ప్రభుత్వం మరొక అవకాశం కల్పించిందని తెలిపారు. సర్వేకు సంబంధించిన కుటుంబ వివరాలు నమోదు (మిగతా 2లో)



# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**సూర్య బాల్కొండ**

నేషనల్ సెంటర్ ఫర్ ఫైనానిషియల్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ (విడ్స్ ( ఆర్థిక అక్షరాస్యత కేంద్రం) ఆధ్వర్యంలో సైబర్ ఆర్థిక నేరాలపై జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని నేరేడ్మెట్ మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ అన్నారు. శని వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ స్కూల్ లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ.




ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూ డదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని ఇటీవల కాలంలో మహిళలు, పిల్లలను టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలు పెరుగుతున్నా యన్నాం ే. ఇంటర్నెట్‌ను పరిమితికిమించి వాడకూడదని సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి, డబ్బులు కాజేస్తున్నార న్నారు. ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మాయ మాటలు చెప్తూ బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని , ఇతరత్రా ఆశచూపి ఆన్‌లైన్ ద్వారా డబ్బులకు ఎర వేస్తారని, అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్‌లకు స్పందించ రాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు వేల్పూర్ శ్రీనివాస్,కలిగోట మురళి, విడ్ నిర్వాహకులు ఎన్ ప్రసాద్ కౌన్సిలర్,ఎం రవి కౌన్సిలర్ విడ్స్ మరియు సాయిప్రసన్న విడ్స్ కౌన్సిలర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ సరోజ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీ జన్మదిన సందర్భంగా సూర్య దినపత్రిక డైరీ అందజేత

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం రోజున తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం రోజున స్థానిక క్లాసిక్ గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో మెగా రక్తదాన శిబిరంతో పాటు షబ్బిలిని ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సూర్య దినపత్రిక సంబంధించిన విలేకరులు ప్రభుత్వ సలహాదారులు సభ్యురాలికి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి సూర్య దినపత్రిక డైరీ ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక యజవ ాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధి ఎన్ సిద్ధిరాములు, బి సాయిలు ఇతర విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నంద ను కలిసిన "బార్" న్యాయవాదులు

**సూర్య ఇందూర్**



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ,మెమొం టో ను అందజేసిన నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్,చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుభేదార్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉదయ కృష్ణ,మహమ్మద్ షాదుల్లా, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ప్రమోద్, గంగోని శుభం,విష్వక్ సేన్,బాలాజీ,సీనియర్ న్యాయవాది ఆశ నారాయణ. జస్టిస్ నంద తన కుటుంబ సభ్యులతో కలిసి షిర్డీ సాయిబాబా దర్శనానికి అజంతా ఎక్స్ ప్రెస్ రైల్లో లో వెళుతూ నిజామాబాద్ రైల్వేస్టేషన్ లో కొద్ది సేపు ఆగిన ఆమెను బార్ ప్రతినిధి బృందం కలిశారు.జస్టిస్ నంద తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్యురాలిగా,మధ్యవర్తిత్వం కౌన్సిల్ గా ఎనలేని న్యాయసేవలు అందించారని బార్ అధ్యక్షుడు జగన్ తెలిపారు. న్యాయసేవ అధికార సంస్థ నిజామాబాద్ జిల్లాకోర్టు ప్రాంగ ణంలో నిర్వహించిన సదస్సులలో పాల్గొన్న జ్ఞాపకాలను గుర్తు చేశారు. షిర్డీసాయి ఆధ్యాత్మిక యాత్ర పలప్రదం కావాలని బార్ ప్రతినిధి బృందం కోరింది.

## లింగంపేటలో ఘనంగా బోగ్ బండార్

**- శ్రీ సంత్ సేవలాల్ జయంతి వేడుకల్లో ప్రత్యేక ప్రార్థనలు**

**సూర్య,లింగంపేట్**



గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మదినం పురస్కరించుకొని లింగంపేట్ మండల కేంద్రంలో ఘనంగా భోగ్ బండార్ నిర్వహించారు.శుక్రవారం మండల కేంద్రంలోని వివిధ గ్రామాల గిరిజన నాయకులు బంజారా మండల అధ్యక్షుడు గన్ను నాయక్ ఆధ్వర్యంలో ప్రతాప్ సింగ్ గురువు బంజారా కమిటీ ప్రాంతంలో గిరిజనులు సేవలాల్ చిత్రపటానికి పూలమాలవేసి హెూమాలతో ప్రార్థనలు చేశారు.జండా ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని కన్నాపూర్ తండాలో శ్రీ సంత్ సేవాలల్ జన్మదినం పురస్కరించుకొని తాండ వాసులు ఘనంగా భోగ్ బండారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్ నాయక్, ఏఎస్ఐ ప్రకాష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్,ఎల్లారెడ్డి ఏఎంసి డైరెక్టర్ పూల్ సింగ్,బంజారా గౌరవ అధ్యక్షులు దేశ్య నాయక్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు పీర్ సింగ్, మూణావత్ సర్వన్, గోవింద్,సురేష్, శివలాల్, మొతిరాం,కిషన్,శివరాం,కన్నాపూర్ తండా నాయకుడు భరత్,తాండ పెద్దలు గోవింద్, పీర్య, రమేష్,ప్రకాష్,రమేష్,రవి,కిషన్, రాము, మోహన్ వివిధ గ్రామాల గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయ 49వ వార్షికోత్సవంలో భాగంగా ఈనెల 11వ తేదీ మంగళవారం నిర్వహించిన కళ్యాణ మహో త్సవానికి అమ్మవారికి మహిళలు సమర్పించిన ఓడిబియ్యాన్ని శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో వండి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించిన అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షుడు సిద్దా గౌడ్, గౌడ సంఘ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పుట్టినరోజు వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పుట్టినరోజు సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని స్థానిక హరిజనవాడలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాటిపాముల విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న షబ్బీర్ అలీ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, మరెన్నో ఉన్నత పదవులు సాధించి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. అంతకుముందు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోటాన్ స్వామి, సొసైటీ డైరెక్టర్ సాజిద్, పార్టీ సీనియర్ నాయకులు రామగల్ల నాగార్జున, మాజీ ఎంపీటీసీ ఉప్పల బాబు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యార్థులపై లైంగిక దాడులకు అరికట్టే దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్**

**సూర్య కామారెడ్డి**




కామారెడ్డి జిల్లాలో గల ప్రభుత్వ పాఠశాలలో ప్రవేట్ పాఠశ ాలలలో పిల్లలపై జరిగే లైంగిక దాడులను అరికట్టే దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ విక్టర్ సూచించారు.కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోనే ప్రతిషా ్టత్మకంగా నిర్వహించబడుతున్న ఫోక్సో చట్టం పైన %వీూఖూా% స్కూల్స్ కి నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ అందరికి కూడా బ్యాడ్జెస్ ప్రధానం చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి స్రవంతి,కమిటీ సభ్యులు స్వర్ణలత యూని ెసఫ్ సిబ్బంది, బాల్ రక్షాబంధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలకు పూర్వ విద్యార్థులు సందర్శన

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల,కామారెడ్డి పూర్వ విద్యార్థుల సందడి చేశారు. 1985-89 అల్ఫేస్ పటేల్( డైరీ టెక్నాలజీ) అదేవిధంగా ఇంటర్ విద్య లో డిప్యూటీ డైరెక్టర్ గా పని చేస్తున్న 82- 85 లైఫ్ సైన్సెస్ సంబంధించిన కళాశాల పూర్వ విద్యార్థి లక్ష్మారెడ్డి కళాశాలను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి అనుభూతులు,అనుభవాలు పంచుకుంటూ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అల్ఫేస్ పటేల్ ఈ కళాశాలలోనే విద్యనుభ్యసించి ప్రస్తుతం లండన్ లో సొంత కంపెనీని ప్రారంభించి అనేకమందికి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ ఈ కళాశాలలో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో నిలవటం కళాశాలకు, మరెందరో విద్యార్థులకు ఆదర్శంగా నిలవడం గర్వించదగ్గ విషయమని తెలిపారు .కళాశాల ప్రిన్సిపల్ శాలువా, మెమొంటోతో వారిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. కిష్టయ్య, అకాడమిక్ సమన్వయకర్త డాక్టర్. విశ్వప్రసాద్, ఐక్యుఏసి కోఆర్డినేటర్ అంకం జయప్రకాష్, హిందీ విభాగ హెచ్ ఓ డి డాక్టర్ జి. శ్రీనివాసరావు, అధ్యాపకులు డాక్టర్ రాజ్ గంభీరావు, రాజేందర్, శ్రీనివాస్, రాంప్రసాద్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశత్తు నివాస గుడిసె దగ్ధం మూడు లక్షలు ఆస్తి నష్టం

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో రెండు నివాస గుడిసెలు ప్రమాద వశత్తు దగ్ధం అయిందని స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంగయ్యడ రాజశేఖర్ మరియు సంగయ్య, భాస్కర్ వీరిద్దరి నివాస గుడిసెలు దగ్ధమయ్యాయని సుమారు మూడు లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని వారు అంటున్నారు.గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారా లేదా అనేది మరి ఏదైనా ప్రమాద వశత్తుజరిగిందా అనేది తెలియాల్సి ఉంది. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పందించి వెంటనేవారికి నివాస గృహాల వసతి కల్పించాలని వారికి నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.నివాస గుడిసెలు పూర్తిగా కాలిపోవడం జరిగింది వంటసామాగ్రి బట్టలు వివిధ వస్తువులు పూర్తిగా కాలి బూడిదయింది. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

## కళాశాలకు పూర్వ విద్యార్థులు సందర్శన

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల,కామారెడ్డి పూర్వ విద్యార్థుల సందడి చేశారు. 1985-89 అల్ఫేస్ పటేల్( డైరీ టెక్నాలజీ) అదేవిధంగా ఇంటర్ విద్య లో డిప్యూటీ డైరెక్టర్ గా పని చేస్తున్న 82- 85 లైఫ్ సైన్సెస్ సంబంధించిన కళాశాల పూర్వ విద్యార్థి లక్ష్మారెడ్డి కళాశాలను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి అను భూతులు,అనుభవాలు పంచుకుంటూ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అల్ఫేస్ పటేల్ ఈ కళాశాలలోనే విద్యనుభ్యసించి ప్రస్తుతం లండన్ లో సొంత కంపెనీని ప్రారంభించి అనేకమందికి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలి పారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ ఈ కళాశాలలో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో నిలవటం కళాశాలకు, మరెందరో విద్యార్థులకు ఆదర్శంగా నిలవడం గర్వించదగ్గ విషయమని తెలిపారు .కళాశాల ప్రిన్సిపల్ శాలువా, మెమొంటోతో వారిని ఘనంగా సత్కరి ంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. కిష్టయ్య, అకాడమిక్ సమన్వయకర్త డాక్టర్. విశ్వప్రసాద్, ఐక్యుఏసి కోఆర్డినేటర్ అంకం జయప్రకాష్, హిందీ విభాగ హెచ్ ఓ డి డాక్టర్ జి. శ్రీనివాసరావు, అధ్యాపకులు డాక్టర్ రాజ్ గంభీరావు, రాజేందర్, శ్రీనివాస్, రాంప్రసాద్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com

ఆదివారం 16 ఫిబ్రవరి 2025

# మాదిగల ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**సూర్య బిచ్కుంద**

రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావుకి చిత్రపటాలకు తెలంగాణ ఎమ్మార్పీఎస్ జుక్కల్ మండల అధ్యక్షులు ఆయిల్ వార్ మారుతి మాదిగ ఘనంగా పాలాభిషేకం చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ30 సంవత్సరాలుగా పోరాడుతున్న మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనని కృతజ్ఞతలు తెలిపారు.గతంలో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ



రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని ఆరుగురు జడ్జిలు తీర్పునివ్వగా మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి అమలు చేశాడన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని 30 ఏళ్ల వర్గీకరణ ఉద్యమంలో ఎంతో మంది మాదిగలు అమరులయ్యారని వారి త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ జరిగిందన్నారు. వర్గీకరణ అనంతరం మాదిగలకు 9% రిజర్వేషన్లు వచ్చాయని (%ూ%)లో ఉన్న ఒక శాతం కలిపి మొత్తం 10% రిజర్వేషన్ వచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్ బాలాజీ,ప్రధాన కార్యదర్శి విభత్వార్సూ ర్యకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ దేశాయ్, యూత్ కాంగ్రెస్ సతీష్ పటేల్ వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్యంగా మాదిగ మాదిగ ఉపగలాలు మేధావులు విద్యావంతులు సీనియర్ నాయకులు జి నాగనాథ్ జి గంగారాం వీరయ్య పాల్గొన్నారు.



## ఆపద మిత్ర' మొదటి బ్యాచ్ వాలంటీర్లకు ముగిసిన శిక్షణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అనుకోని రీతిలో విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ అందిస్తుండగా, వంద మందితో కూడిన మొదటి బ్యాచ్ విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఎంపిక చేసిన సుమారు 300 మంది కమ్యూనిటీ వాలంటీర్లకు మూడు విడతలుగా 'ఆపద మిత్ర' శిక్షణ అందిస్తున్నారు. మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి వాలంటీర్లను అభినందించారు. ప్రకృతిపరంగా, మానవ తప్పిదాల వల్ల విపత్తులు సంభవించిన సందర్భాల్లో స్థానికంగా ఉండే సామాజిక కార్యకర్తలు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఆపద మిత్ర పేరిట శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో విధులు నిర్వర్తించే ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్, బృందాలు ప్రతీ చోట అందుబాటులో ఉండే అవకాశాలు లేనందున కమ్యూనిటీ వాలంటీర్లకు శిక్షణ అందించడం జరుగుతోందన్నారు. విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి తదితర అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు అగ్నిమాపక తదితర శాఖల ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వాలంటీర్లు నేర్చుకున్న అంశాలను గుర్తుంచుకుని, విపత్తులు వాటిల్లిన సమయాల్లో సుశిక్షితులైన సైనికుల తరహాలో సమర్ధవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు తమ అనుభవాలను, నేర్చుకున్న అంశాల గురించి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కుంభమేళలో పుణ్యస్నానాలు చేసిన ఎల్లారెడ్డి యువకులు

**సూర్య,ఎల్లారెడ్డి(లింగంపేట్)**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన యువకులు శనివారం మహా కుంభమేళలో పుణ్యస్నానాలు చేశారు.ఉత్తరప్రదేశ్ లోని గంగా యమున పౌరాణిక



సరస్వతి నదుల సంఘం వద్ద ప్రయాగ్ రాజ్ లోని కుంభమేళా చాలా ముఖ్యమైనది పవిత్రమైనదని ఇది నాలుగు సంవత్సరాలకు ఒకసారి వస్తుందని తెలిపారు. కుంభమేళాలో స్నానం ఆచారించడం ఆనందంగా ఉందన్నారు. ఉత్తరాఖండలోని గంగా నది ఒడ్డున ఉందని వారు పేర్కొన్నారు.కుంభమేళకు వెళ్లినవారు.గుణ, పణయ్, నరేష్, నవీన్, దశకాంత్,వెళ్లారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలించిన తహసిల్దార్

**సూర్య- నవీపేట్**

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మార్వో వెంకటరమణ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వండిన కూరలు, భోజనాన్ని



ఆకస్మికంగా పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, వంట పాత్రను శుభ్రంగా ఉంచాలని మిడ్ డే మీల్స్ నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్నకుమారి, పిఆర్టియు మండల అధ్యక్షులు భూమయ్య మరియు ఉపాధ్యాయులు ఉన్నారు.

## మాదిగల ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే..

**బిచ్కుంద : సూర్య**

రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మరియు రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి మరియు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన తెలంగాణ ఎమ్మార్పీఎస్ జుక్కల్ మండల అధ్యక్షులు ఆయిల్ వార్ మారుతి మాదిగ ఘనంగా పాలభిశేకా%శీ% చేసారు వారు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పోరాడుతున్న మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనని అన్నారు. కృతజ్ఞతలు తెలిపారు గతంలో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని ఆరుగురు జడ్జిలు తీర్పునివ్వగా మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి అమలు చేశాడన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని 30 ఏళ్ల వర్గీకరణ ఉద్యమంలో ఎంతో మంది మాదిగలు అమరులయ్యారని వారి త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ జరిగిందన్నారు. వర్గి కరణ అనంతరం మాదిగలకు 9% రిజర్వేషన్లు వచ్చాయని (%ూ%)లో ఉన్న ఒక శాతం కలిపి మొత్తం 10% రిజర్వేషన్ వచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్ బాలాజీ,ప్రధాన కార్యదర్శి విభత్వార్ సూర్యకాంత్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ దేశాయ్ మరియు యూత్ కాంగ్రెస్ సతీష్ పటేల్ వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్యంగా మాదిగ మాదిగ ఉపగలాలు మేధావులు విద్యావంతులు సీనియర్ నాయకులు జి నాగనాథ్ జి గంగారాం వీరయ్య పాల్గొన్నారు.



## సి అర్ పి లను ప్రభుత్వం ఆదుకోవాలి

**సూర్య- బిక్కనూర్**

మెదక్ జిల్లా చేగుంట మండలంలో విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రమేష్, శ్రీనివాస్ కుటుంబాలకు ప్రభుత్వం 20 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, జిల్లా సిఆర్పి ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి వైద్య సంపత్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల విద్యా వనరుల కేంద్ర కార్యాలయ ఆవరణలో చనిపోయిన సిఆర్పిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి లు పాపయ్య, ఈశ్వర్, భరత్ తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సర్వే కు మరో అవకాశం

**సూర్య భీమ్‌గల్**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భీమ్‌గల్ పట్టణంలో సామాజిక సర్వే కొరకు మరో అవకాశం కల్పించడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ తెలిపారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ద్వారా వివరాలు నమోదు చేసుకొని వారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్వే పట్టణంలో నేటి నుండి ఫిబ్రవరి 28 వరకు ఉంటుందని తెలిపారు. సర్వే కొరకు కార్యాలయం లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, గతంలో సర్వే చేయించుకోని వారు తిరిగి చేయించుకోవాలని సూచించారు.



## శివరాత్రి సందర్భంగా ఆటల పోటీలు ప్రారంభం

**సూర్య- నవీపేట్:**

మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని మండలంలో గల నాళేశ్వర్ గ్రామంలో ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా నిర్వహించనున్న ఆటల పోటీలలో ఆతి పూరతమైన స్వయంబుగా వేలసిన శివయ్యని దర్శించుకోని యువకులు ఆంతా పాల్గొనడం జరుగుతుంది. కాబట్టి ముఖ్య అతిథులుగా హాజరైన సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు, మాజీ సర్పంచ్ సరీన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నదొడ్డి ప్రవీణ్ లు ఈ టోర్నమెంట్ ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మాండ్లు మాట్లాడుతూ.. గత 6 సంవత్సరాలుగా క్రికెట్, వాలీబాల్ టోర్నమెంటును నిర్వహిస్తున్న గ్రామ యువకులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ క్రిడాల్లో గెలుపు ఓటములు సహజమని ప్రతి ఆటగాడు ఆటను క్రిడాస్ఫూర్తితోనే చూడాలని యువకులంతా క్రిడారంగంలోనే కాకుండా ఉన్నతమైన చదువుల్లో రాణించి మంచి ఉద్యోగాలు సంపాదించి గ్రామానికి, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తిసుకురావాలని కొరినారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ శ్రీనివాస్ కుమ్మరి కృష్ణ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీర్కూర్ మండలంలో సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**సూర్య,బీర్కూర్.**

బీర్కూర్ మండల కేంద్రంలో సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి తండాలో మహిళలు పెద్దలు ప్రజాప్రతినిధులు ఆయన చిత్రపటానికి



పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి తండాలలో గిరిజన మహిళలు నృత్యాలు చేస్తూ ఊరేగించి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ రాంబాబు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ అప్పారావు, నాయకులు హనుమంతరావు,దాము ,సంతోష్ తండావాసులు ఉన్నారు.

## ఎల్లమ్మ ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయ 49వ వార్షికోత్సవంలో భాగంగా ఈనెల 11వ తేదీ మంగళవారం నిర్వహించిన కళ్యాణ మహో త్సవానికి అమ్మవారికి మహిళలు సమర్పించిన ఓడిబియ్యాన్ని శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో వండి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించిన అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షుడు సిద్దా గౌడ్, గౌడ సంఘ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత పై బాల్కొండ విద్యార్థులతో ప్రతిజ్ఞ

**సూర్య బాల్కొండ:**
రహదారి భద్రత జీవితానికి రక్షణ అని మండల విద్యాశాఖ అధికారి బట్టు రా జేశ్వర్ తెలిపారు,ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండలో నిర్వహి ంచిన రోడ్డు భద్రత వారోత్స వాల్లో భాగంగా ప్రార్థన సమయంలో విద్యా ర్థులకు రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చే యించడం జరిగింది .పాఠశాల విద్య శాఖ ఆదేశం మేరకు వివిధ పాఠశాలల్లో రోడ్డు భద్రత వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈరోజు చివరి దినంలో భాగంగా విద్యార్థిని విద్యా ర్థులకు ప్రార్థన సమయంలో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఆ తర్వాత విద్యా ర్థులకి క్విజ్ ,వ్యాసరచన ఉపన్యాస మరియు డ్రాయింగ్ పోటీలను అన్ని పాఠ శాలలో నిర్వ హించడం జరిగింది . బాల్కొండ మండలం గుండా జాతీయ రహదారి నెంబర్ 44 వెళ్లడం జరుగుతుందని ప్రతినిత్యం ఏదో ఒక చోట ,నెల లో ఏదో ఒక చోట ప్రమాదం చోటు చేసుకుంటుందని చాలామంది చనిపోతున్నారని ముఖ్యంగా చిట్టాపూర్ శ్రీరాంపూర్ నుంచి బాల్కొండ వరకు జాతీయ రహదారి రోడ్డుపై చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని మండల విద్యాశాఖ అధికారి తెలిపారు కావున విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా అప్రమత్తులై ,ముఖ్యంగా విద్యార్థులు చాలా జాగ్రత్తతో ఉండాలని మరియు మైనర్లు వాహనాలు నడప రాదని వారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని అత్య ధిక ప్రమాదాలు చోటు చేసుకున్నటు వంటి దేశంలో భారతదేశం అగ్ర స్థానం లో ఉందని దాన్ని తగ్గించ వలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందనీ అందులో ప్రధానంగా విద్యా ర్థిని విద్యార్థులపై ఉందని కావున విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులకు సమాజంలో అవగా



హన కల్పించాల్సిన బాధ్యత ఉందని రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా ఈ నెల డిసెంబర్ నుంచి ఈనెల ఫిబ్రవరి 14 వరకు రోడ్డు భద్రత వారోత్సవాలను ప్రభుత్వం నిర్వహి స్తుందనీ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు అవగాహన కలిగించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వ హి ంచడం జరుగుతుందని ప్రధానంగా వ్యాసరచన ఉపన్యాసము ఫీజు మరియు డ్రాయింగ్ తదితర అంశాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు.

# ఉచిత పశు వైద్య శిబిరం పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సంజయ్

**సూర్య కామారెడ్డి**
కామారెడ్డి జిల్లా జిల్లాలోని స్థానిక లింగాపూర్ గ్రామంలో తెలంగాణ పశుగాణభివృద్ధి సంస్థ నిజామాబాదు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులు అందరూ ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆవులు గేదెలు ఏవైనా కట్టనిచో వాటిని పరీక్షించి గర్భకోశ వ్యాధులకు తగిన చికిత్స అందించడం జరిగింది. అనంతరం లింగ నిర్ధారిత వీర్యము గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ లింగ నిర్ధారిత వీర్యము వాడడం వలన 90% ఆడదూడలు మాత్రమే జన్మిస్తాయని తెలిపారు. దీనికిగాను రైతు వాటా 250 రూపాయలు చెల్లించాలని తెలిపారు. ఒకే పశువుకు వరుసగా రెండు ఎదలలో లింగ నిర్ధారిత వీర్యము వాడిన చూలు కట్టకపోతే రైతు వాటా 500 రూపాయలు రైతు అకౌ ంట్ కు వాపస్ ఇవ్వ బడును. ఈ శిబిరంలో దాదాపు 61 గేదెలు మరియు 21 ఆవులు చికిత్స చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో , కామారెడ్డి పశువైద్యాధికారి డాక్టర్ రవికిరణ్ , డాక్టర్ అనిల్ రెడ్డి, DLDA సూపర్వైజర్ కృష్ణ , పాలకేంద్రం అధ్యక్షులు మంచాల రాజు,సెక్రటరీ



సంజీవరెడ్డి,%వాా% మోహిన్, మరియు గోపాల మిత్రులు శ్రీనివాస్ , బాలయ్య , ,మహిపాల్ రెడ్డి,బ్రహ్మం బాబాగౌడ్ మరియు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహెూన్నతుడు సంత్ సేవాలాల్

**సూర్య కామారెడ్డి టౌన్**
ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ విద్యార్థుల ఆధ్వర్యంలో సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే విజయ్ కుమార్ శ్రీ సంత్ సేవలల్ మారాజు గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కే.విజయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 18వ శతాబ్దం కు చెందిన గొప్ప సంఘసంస్కర్తని ధర్మం, నైతికత, సమానత్వం, సమాజ సేవ కోసం పాటుపడ్డాడని, బంజారా, గిరిజనుల, ఆదివాసుల హక్కుల కోసం పోరాటం చేశాడని ఆయన కలలు కన్నా సమాజం కోసం ఆయన ఆశల కోసం సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రకృతిని దైవంగా భావించాలని అందుకోసం అందరూ ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. కిష్టయ్య,, పీజీ కోఆర్డినేటర్ డాక్టర్. విశ్వప్రసాద్, %ҡూాజ% కోఆర్డినేటర్ అంకం జయప్రకాష్ ఎమ్మెస్ డబ్ల్యూ హెచ్ ఓ డి డాక్టర్ జి. శ్రీనివాసరావు అధ్యాపకులు డాక్టర్ మల్సూర్, డాక్టర్ జి.రమేష్, డాక్టర్ పిబీ.సత్యం,డాక్టర్.బాలాజీ ఆంజనేయులు, ఎమ్మెస్ డబ్ల్యూ విద్యార్థి, విద్యార్థి నాయకులు పవన్ నాయక్, ప్రతిష్య రెడ్డి, రత్నాకర్, మమత, అనిత, గౌతమి, వినేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

**సూర్య రెంజల్ :**
మండలంలోని వీరన్న గుట్ట, కిసాన్ తండా, మౌలాలి తండా, దండిగుట్ట తాండ, సాటపూర్ తాండ లలో



గిరిజనుల ఆరాధ్యదైవ మైనట ువంటి శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఆలయాల వద్ద ఉదయం నుండి దుర్గాదేవికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి, భోగ్ బండారు ని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అన్న ప్రసాదన్న కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గిరిజన తాండ నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత

**సూర్య- బిక్కనూర్**
మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు మల్లని ప్రమోద్ అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం కింద పదివేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చేపూరి రాజు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వినోద్ గౌడ్, నాయకులు కందడి బాల్ రెడ్డి, చేపూరి అనిల్, పైతరి స్వామి, శశి కుమార్ తదితరులు ఉన్నారు



# శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**సూర్య- బిక్కనూర్**
శాంతి భద్రతల పరిరక్షణకు మండలంలోని ప్రతి ఒక్కరు పోలీసులకు సహకారం అందించాలని ఎస్సై ఆంజనేయులు చెప్పారు. శనివారం మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామ మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణకు తమ సహకారం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు గ్రామ మాజీ కన్వీనర్ తక్కల్ల బాపురెడ్డి, సొసైటీ డైరెక్టర్ మోహన్ రెడ్డి ఉన్నారు

# ఒలంపిక్ అధ్యక్షుడి ఘనంగా జన్మదిన వేడుకలు.


**సూర్య ఇందుర్**
నిజాంబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి జన్మదిన మరియు వివాహదినోత్సవం సందర్భంగా శనివారం



మోపాల్ మండల బి అర్ ఎస్ నాయకులు సంజీవ రెడ్డి స్వగృహం లో కేకు కట్ చేహించి శాలువా తో సత్కరించారు. 46 వ వివాహ దినోత్సవం మరియు 68 వ పుట్టినరోజు జరుపుకోవడం సంతోషకరమణి మోపాల్ మండల బి అర్ ఎస్ నాయకులు అన్నారు. ఈగ సంజీవరెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని ఆకాంక్షించారు. ఈ జన్మదిన కార్యక్రమం లో బి అర్ ఎస్ జిల్లా మైనార్టీ యువనాయకుడు సయ్యద్ నాభి, మాజీ ఎంపీటీసీ సి హెచ్. ముత్యం, మరియు బి అర్ ఎస్ యువనాయకుడు నవనీత్ రెడ్డి, బి. ప్రవీణ్,సంతోష్ భూమయ్య, పాషా తదితరులు పాల్గొన్నారు.

# 23నా నిరద్యోగ మహిళలకు జాబ్ మేళా

**సూర్య బాల్కొండ:**
ప్రముఖ పారిశ్రామికవేత్త విద్యాదాత ఏనుగు దయానంద రెడ్డి గారి సౌజన్యంతో సుమారుగా 1000 మందికి మన యొక్క జిల్లా వాసులకు ఉద్యోగాలు కల్పించాలని సంకల్పంతో ఉన్నారు. నిజామాబాద్ జిల్లా మహిళా నిరుద్యోగులకు హైదరాబాద్ లో పైన తెలిపిన పాంప్లెట్ ప్రకారము ఉద్యోగాలు కల్పించడానికి వారి యొక్క సొంత


శ్రీ ఏనుగు దయానంద్ రెడ్డి గారు
Founder & Managing Director
Vasantha Tool CRAFTS Pvt. Ltd.
R/o. Chittapur
Jobs Jobs Jobs Jobs Jobs Jobs
Employment Notice / ఉద్యోగ ప్రకటన
1. Operator Posts (500 Vacancies)
2. Working Location to Work in A MNC Electronic Company (Kongarakalan Industrial Park RR Dist.)
3. Minimum Qualification SSC, Intermediate, Degree (NT), ITI, Diploma Pass / Fail Eligible
4. Age 18-30 Years
5. Salary Rs. 15,000/-
6. Two Way Transport & Food Free
7. Shift Allowance Rs. 60/- & OT Double
8. ESI & EPF Facility
Only Female
SKSS
Date : 23-02-2025 Sunday
VENUE : VASANTH FUNCTION HALL, Vill. CHITTAPUR, Mdl. Balkonda, Dist. Nizamabad.
Raj Kumar Reddy
Sandeep
KND Murthy
M. Gopal
N. Ganesh

గ్రామము బాల్కొండ మండల్ చిట్టాపూర్ లో వసంత ఫంక్షన్ హాల్ లో ఈ నెల 23 ఆదివారం రోజు 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ కార్యక్రమంలో వచ్చిన వారికి భోజన వసతి ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు హైదరాబాద్ నుండి చిట్టాపూరి గ్రామానికి రావడం జరుగుతుంది వారి యొక్క సమీక్షంలో ఈ యొక్క కార్యక్రమం జరుగుతుంది అని . ఇతర వివరాలకు పాంప్లెట్ పైన తెలిపిన మొబైల్ నంబర్స్ ను సంప్రదించవచ్చును. అని ఇదే రోజు అపాయింట్మెంట్ కావడం జరుగుతుది ఏనుగు దయానంద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# అయ్యప్ప ఉత్సవాల్లో ప్రశాంత్ రెడ్డి

**సూర్య,భీమ్‌గల్**
భీమ్‌గల్ పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న మహా కుంభాభిషేకం, మహా సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం వేద పండితులు మూల మంత్ర హావనం, బలి ప్రధానం శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగింది. పూర్ణహుతి కార్యక్రమానికి మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే హాజరయ్యారు. పూజల్లో పాల్గొన్న ప్రశాంత్ రెడ్డికి అర్చకులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదం అందజేశారు. ఈ ఉత్సవాల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు కన్నె సురేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత, దొనకంటి నర్సయ్య, భగత్, బొదిరే నర్సయ్య, సతీష్ గౌడ్, మల్లెల ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు ముత్యం రాజశేఖర్, రత్నం, సుదర్శన్, కొండల్ శ్రీనివాస్, రమేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

